# 12

# దృష్టిసారించిన జీవితమును జీవించుట

## (ఫిలిప్పీయులకు 3:10-16)

ఆకలితో ఉన్న ఒక పులి ఒక జింక ఉన్న జాడను పసిగట్టి దానిని వెంబడిస్తూ మధ్యలో ఒక కుందేలు ఉన్న వాసనను వొడగట్టి పక్కకు మళ్ళి దాని వెంటబడింది. తరువాత అక్కడ ఒక ఎలుక ఉన్నట్టుగా కనిపెట్టి దానిని వెంబడించడం మొదలెట్టింది. కాని చివరకు ఎలుక మాయమైపోయిన బొరియవద్దకు వచ్చి ఆగిపోయింది. ఇలా ఆ పులి ఆ రోజున మొదట్లో ఉన్న ఆకలికంటె ఎక్కువ ఆకలితో నకనకలాడింది. ఈ కథ మనలో కొందరు ఎలా జీవితములను గడుపుచున్నారనే విధానాన్ని వివరిస్తుంది: దీనికొరకు లేక దాని కొరకు ఆరాటపడుచు ఉంటాము – చివరల్లో, మనం కొద్దిగా మాత్రమే సాధిస్తాము.

ఎవరైతే తమ ఆలోచనలను, శక్తి సామర్థ్యాలను తమ లక్ష్యం మీద కేంద్రీకరిస్తారో వారు ఆ పనిని సాధిస్తారు. నేను పిల్లవాడిగా ఉన్నప్పుడు మా నాన్నగారు గ్లెన్ కన్నింగ్‌హామ్ (1909–88) గూర్చి మరియు మైలు పరుగులో ప్రపంచ రికార్డు చేయాలనుకున్న ఆయన యొక్క దృఢసంకల్పమును గూర్చిన కథను చెప్పాడు. గ్లెన్ మరియు ఆయన సహోదరుడు కాన్‌సాన్‌లోని స్కూల్‌కి వెళ్ళేవారు. ఒకరోజు చలికాలం ఉదయమున వారు స్కూల్‌లో మంటను రగులవేయుచుండగా సర్కార్ హౌస్‌కీ నిప్పు అంటుకుంది. గ్లెన్ తన సహోదరుని కాపాడటానికి బయటికి తెచ్చుటకు ప్రయత్నించాడు, ఆయన ద్వారము వద్ద కుప్పకూలిపోయాడు. ప్రజలు ఈ ప్రదేశానికి పరుగెత్తూకుంటూ వెళ్ళి వారిద్దరిని కాపాడారు. వారిద్దరు కూడ మంటలలో బాగా కాలిపోయారు. డాక్టర్ వచ్చి గ్లెన్ యొక్క సోదరుడు చనిపోయాడు అని చెప్పి, "గ్లెన్ ఆలాగు చేయవద్దు." కొన్ని రోజుల తరువాత డాక్టర్, "గ్లెన్ బ్రతుకుతాడు కానీ ఆయన ఎప్పటికీ నడువలేడు" అని చెప్పాడు. గ్లెన్ తండ్రి గ్లెన్ నిలబడి నడుచులాగున ఆయన చేతులు ఒక ప్లోకి[1] కట్టాడు. చివరిగా ఆయన షఫెన్ సహాయంతో తనకుతాను నడువగలిగాడు; తరువాత షఫెన్ సహాయం లేకుండా నడువగలిగాడు; తరువాత ఆయన పరుగెత్తుట ప్రారంభించెను. ఆయన మైలు పరుగులో పాఠశాల స్థాయి, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి రికార్డులను సాధించాడు. ఆయన తన జీవితము మీద దృష్టిసారించియున్నాడు కాబట్టి – ఆయన ఆ రోజులలో చాలా ప్రసిద్ధిగాంచినవాడుగా పేరు సాధించాడు.

మన పాఠమునకు వాక్యభాగమైన 3:10–16, ఒకని జీవితము దృష్టి సారించుటను– అనగా ఒక ఆత్మీయ దృష్టిసారింపును చూస్తాము. పౌలు వ్రాస్తూ: "అయితే ఒకటి చేయుచున్నాను వెనుక ఉన్నవి మరచి ముందున్నవాటి కొరకై వేగిరపడుచు క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను" (13బి, 14 వచనాలు). నాకు ఈ వాక్యభాగము చాలా అద్భుతముగా తోచింది. "ఒకటి నేను చేయుచున్నాను" "వంద విషయాలను నేను ప్రారంభించలేదు" లేదా "డజను విషయాలను నేను ప్రయత్నించలేదు" కానీ "ఒకటి చేయుచున్నాను."

"చేయుచున్నాను" అనే మాట తర్జుమాదారుల ద్వారా అందించబడింది. మూల భాషలో యిలా ఉంది: "ఒక్క విషయమేమంటే, వెనుకయున్న వాటిని మరచితిని." LB ఈ వాక్యభాగమును ఇలా కలిగియుంది: "ఈ విషయం పైనే నా శక్తిసామర్థ్యాలను సమకూర్చుచున్నాను."

ఈ రకమైన ఊహతోనే నేను కూడ పోరాడుచున్నాను. నేను అనేక ప్రాజెక్ట్‌లలో చేయియుంచుతాను కానీ నేను నా సామర్థ్యం కంటే కూడ తక్కువనే సాధిస్తాను. చాలా కొద్దిపాటి విజయాలతోనే నేను నా జీవితాన్ని సూక్ష్మముగా చేయాలని ప్రయత్నించాను. "ఎవరైతే చాలా ఎక్కువ ప్రారంభిస్తారో వారు తక్కువ సాధిస్తారు" అనే ఈ సామెతను నేను నా టేబుల్ ప్రక్కన ఉన్న గోడలకు అంటించుకున్నాను. నా స్నేహితుడు "కొద్దిగా చేయాలి" దానిని సరిగా చేయాలి అనే నూతన సంవత్సర సందర్భముగా తాను తీసుకున్న నిర్ణయాన్ని నాకు తెలియజేసాడు. నేను కూడ అదే నిర్ణయాన్ని తీసుకున్నాను. కానీ కొద్ది కాలంలోనే దానిని పాటించటం మానేసాను. బహుశ మీరు కూడ జీవితంపై దృష్టిసారించుట కష్టపడుతూయుండవచ్చు. అలాగైతే పౌలు తన జీవితం పై కలిగియున్న దృష్టిని గూర్చిన ఈ పాఠము మన ఇరువురికి ఉపయోగపడుతుంది.

### ఒక వ్యక్తిపై దృష్టిసారించుట (3:10, 11)

యింతకు ముందు పాఠములో పౌలు మాటలను మనం చదివాము. "నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతిశ్రేష్ఠమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా *ఎంచుకొనుచున్నాను*" (3:8ఎ నొక్కి చెప్పింది నాది). క్రీస్తును "ఎరుగుటయంటే" ఆయనను గూర్చి ఎరుగుటకంటే ఎక్కువ తెలుసుకొనుటయని నొక్కి చెప్పుట జరిగింది. ఆయన గూర్చి ఎరుగుటయంటే, ఆయనతో సంబంధాన్ని వృద్ధి చేసుకొనుట. "యిప్పుడు, … యేసు క్రీస్తు గూర్చిన వ్యక్తిగతమైన జ్ఞానమునకు మాత్రమే అంత విలువ ఉంది" గనుక పౌలు అన్నిటిని "పెంటగా" ఎంచుకొనుటకు యిష్టపడ్డాడని జెరాల్డ్ హ్యాత్రోన్ గమనించాడు.[2]

క్రీస్తును ఎరుగవలెనన్న అపొస్తలుని కోరిక 10 మరియు 11 వచనాలలో వివరించియుంది: "ఏ విధము చేతనైనను మృతులలో నుండి నాకు పునరుత్థానము కలుగవలెనని, ఆయన మరణ విషయములో సమానానుభవముగలవాడనై ఆయనను, ఆయన పునరుత్థాన బలమును ఎరుగు నిమిత్తమును ఆయన శ్రమలలో పాలివాడనగుట యెట్టిదో ఎరుగు నిమిత్తమును." క్రీస్తుతోగల ప్రత్యేక సంబంధాన్ని బట్టి పౌలు యింతకు మునుపే క్రీస్తును ఎరిగియున్నాడు (గలతీయులకు 2:20), కానీ ఇంకను విశాలమైన మరియు లోతైన జ్ఞానం కొరకు అపేక్షించాడు. నా వివాహమును గూర్చిన ఒక ఉదాహరణ నా మనస్సుకు తట్టింది. నేను నా భార్య జో ను వివాహమాడినప్పుడు (19 సంవత్సరములు పరిణితి చెందిన వయస్సులో), ఆమెను నేను ఎరుగుదును అనుకుంటాను. సంవత్సరాలు గడుస్తున్న కొలది ఆమెను గూర్చిన జ్ఞానం పెరుగుతూ ఉన్నది – కానీ 50 సంవత్సరాల వివాహ జీవితం తరువాత కూడా ఆమె అప్పుడప్పుడు నన్ను ఆశ్చర్యపరుస్తుంది. ఆమెను గూర్చిన నా జ్ఞానం పరిపూర్ణతకు యింకను దూరంగానే ఉంది.

#### క్రీస్తును ఈ జీవితములో ఎరుగుట

*పౌలు క్రీస్తును గూర్చిన సమస్తమును ఎరుగాలనుకున్నాడు. ఆయన "క్రీస్తు*

*పునరుత్థాన బలము" కూడ ఎరుగాలనుకున్నాడు (వచనం 10బి).*[3] బహుశ ఇది క్రీస్తు మనలను మృతులలో నుండి లేపు బలమును సూచించియుండవచ్చు (3:21 చూడు), కానీ పునరుత్థానుడైన క్రీస్తువలన క్రైస్తవులకు లభించిన బలమును గూర్చి బహుశ పౌలు తన మనస్సులో కలిగియుండవచ్చు. అపొస్తలుని జీవితం ఇంతకు మునుపే ఈ శక్తిచేత దీవించబడింది. పౌలు ఈ విధముగా వ్రాసాడు, "... ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసము వలన జీవించుచున్నాను" (గలతీయులకు 2:20). మరలా ఆయన, "నన్ను బలపరచు వానియందే నేను సమస్తమును చేయగలను" అని వ్రాసాడు (ఫిలిప్పీయులకు 4:13). అదే సమయంలో, పౌలు ఆ శక్తిని మరియు బలమును నిరంతరం *నూతనపరచవలసిన* అవసరాన్ని ఎరిగియున్నాడు. బ్యాటరీలను రీఛార్జ్ చేయకుంటే అవి "దిగిపోతాయి." అటువలె మనకందరికీ అప్పుడప్పుడు "రీచార్జ్" అవసరము.

*దీనికి అదనంగా, పౌలు "క్రీస్తు యొక్క మరణం విషయంలో సమానానుభవము గలవాడై" ఉండవలెనని కోరుకున్నాడు (వచనం 10సి).* "సహవాసము" అనునది "పంచుకొనుట" లేదా "కలసి పాల్గొనుట." ఒకడు క్రీస్తు శ్రమలలో పాలుపంపులు పొందని యెడల క్రీస్తును పూర్తిగా ఎరుగలేదని పౌలు అనుకున్నాడు! కొందరు ఇటువంటి సహవాసము పట్ల అత్యధిక ఉత్సాహవంతులైనవారు కారు. రాబర్ట్ లెయిడ్‌లా అనువాడు, "సేవించుటకు రక్షించబడ్డాము" అనే నీతి వాక్యమును చూసాడట, కానీ "శ్రమనొందుటకు రక్షించబడ్డాము" అన్న నీతి వాక్యము ఎక్కడా చూడలేదనట్లుగా చెప్పాడు.[4] పౌలు క్రీస్తు యొక్క శ్రమలలో పాలుపొందాడు. ఆయన, "నేను యేసు యొక్క ముద్రలు నా శరీరమందు ధరించియున్నాను" అని చెప్పాడు (గలతీయులకు 6:17). ఆయన కొరంథీయులకు ఈ విధముగా వ్రాసాడు,

> యేసు యొక్క జీవము మా శరీరమందు ప్రత్యక్షపరచబడుటకై యేసు యొక్క మరణాను భవమును మా శరీరమందు ఎల్లప్పుడును వహించుకొని పోవుచున్నాము. ఏలయనగా, యేసు యొక్క జీవము కూడ మా మర్త్య శరీరమందు ప్రత్యక్షపరచబడినట్లు, సజీవులమైన మేము ఎల్లప్పుడు యేసు నిమిత్తము మరణమునకు అప్పగింపబడుచున్నాము (2 కొరింథీయులకు 4:10, 11).

క్రీస్తుకొరకు శ్రమనొందుట ద్వారా ప్రభువు తనకొరకేమి కష్టపడ్డాడో పౌలు మరీ స్పష్టముగా అర్థము చేసుకొనగలిగాడు. ఆయన క్రీస్తును మరి శ్రేష్ఠముగా ఎరుగగలిగాడు.

*పౌలు తన ఆలోచనలను "క్రీస్తు మరణ, విషయములో సమానానుభవము గలవాడనై" అనే మాటలతో ముగించాడు (వచనం 10డి).* ప్రభువు యొక్క సహాయంతో, ఆయన తన కొరకును మరియు ప్రపంచము కొరకును చనిపోవుచున్నాడు. "నేను క్రీస్తుతో కూడ సిలువవేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేనుకాను క్రీస్తే నాయందు జీవించుచున్నాడు" (గలతీయులకు 2:20ఎ, బి).

పౌలు క్రీస్తును గూర్చి కనీసం నాలుగు వాస్తవాలైనా పూర్తిగా తెలుసుకోవాలనుకొన్నాడు:

- ఒక వ్యక్తిగతమైన అనుభవము: "ఏ విధముగానైనా ఆయనను ఎరుగు నిమిత్తము."
- ఒక శక్తివంతమైన అనుభవము: "ఆయన పునరుత్థాన బలమును."
- ఒక దుఃఖకరమైన అనుభవము: "ఆయన శ్రమలలో పాలివాడనగుట."
- ఒక అభ్యాస పూర్వకమైన అనుభవము: "ఆయన మరణ విషయములో సమానానుభవముగలవాడగుట."[5]

క్రీస్తును ఎరుగుటకైన అన్వేషణకు ప్రారంభము మరియు క్రైస్తవ జీవితములో కొనసాగవలసిన దానిని గూర్చిన వివరాలు చెప్పునటువంటి రోమీయులకు వ్రాసిన పత్రిక 6వ అధ్యాయము జ్ఞాపకం చేసుకున్నాను. మీరు ఈ వచనాలు చదువునప్పుడు, క్రీస్తుకు కలిగిన శ్రమలు మరియు ఆయన పునరుత్థానము, మరియు ఆయన మరణ విషయంలో సమానానుభవము పొందుటను గూర్చి నొక్కి చెప్పబడిన వాక్యములను చూడండి:

> క్రీస్తు యేసులోకి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగల వారమైయుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాప శరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువవేయబడెనని యెరుగుదుము. చనిపోయినవాడు పాపవిముక్తుడని తీర్పుపొందియున్నాడు.
>
> మనము క్రీస్తుతో కూడ చనిపోయిన యెడల, మృతులలోనుండి లేచిన క్రీస్తు ఇకను చనిపోడనియు, మరణమునకు ఇకను ఆయన మీద ప్రభుత్వము లేదనియు ఎరిగి ఆయనతో కూడ జీవించుదుమని నమ్ముచున్నాము. ఏలయనగా ఆయన చనిపోవుట చూడగా, పాపము విషయమై ఒక్కమారే చనిపోయెను గాని ఆయన జీవించుట చూడగా, దేవుని విషయమై జీవించుచున్నాడు. అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తు యేసునందు సజీవులుగాను మిమ్మును మీరే యెంచుకొనుడి (రోమీయులకు 6:3–11).

ప్రాయశ్చిత్తము పొందిన విశ్వాసికి బాప్తిస్మము అనునది క్రీస్తును తెలుసుకొనుటకు ప్రారంభము – కానీ అతని యొక్క ప్రయాణానికి ముగింపుకాదు. "ఎవడైన నన్ను వెంబడింప గోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకొని, *ప్రతి దినము* తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను" అని యేసు చెప్పాడు (లూకా 9:23; నొక్కి చెప్పింది నాది).

**తదుపరి జీవితములో క్రీస్తును ఎరుగుట**

క్రీస్తును అనుసరించుటకు మనలను మనము సమర్పించుకొన్నయెడల ఈ జీవితంలో ఆయనను గూర్చి పూర్తిగా తెలుసుకొనగలమా? తెలుసుకొనలేము. పౌలు ఆ విషయాన్ని గ్రహించాడు, కాబట్టే క్రీస్తుతో కూడ పరలోకములో ఉండబోవు సమయం కొరకు ఎదురుచూసాడు. చాలా స్పష్టంగా 3:11లో ఆయన ఈ ఆలోచనను తన మనస్సులో

కలిగియున్నాడు: "ఏ విధముచేతనైనను మృతులలో నుండి నాకు పునరుత్థానము కలుగవలెనని … ."

"పునరుత్థానముగా" తర్జుమా చేయబడిన పదము చాలా అసాధారణమైనది. నూతన నిబంధనలో యిక్కడ మాత్రమే కనబడుచున్నది. యిది ఒక మిశ్రమ గ్రీకు పదము, "పునరుత్థానమునకైన" (*anastasis*) అనే సాధారణ పదమునకు ముందు "out" లేదా "out of" (అనగా బయట, బయటికి) అను ఉపసర్గమును (*ek* ను) కలిగియున్నది. తరువాత పౌలు "మరణమనే" మాటకు ముందు ekను ఉపయోగించాడు. అపొస్తలుడు "పునరుత్థానమునుండి మరణమునుండి" అని అక్షరార్థముగా మాట్లాడాడు. యిది ఇంగ్లీష్‌లో చాలినదానినంతటికంటే ఎక్కువగానేయుంది, కానీ గ్రీకులో మరలా మరలా వాడే పద ప్రయోగం దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్పుటకు వాడబడింది. లేపబడు *కొందరిలోనుండి* (అంటే, "వారినుండి వేరుగా" లేదా "వారినుండి దూరంగా") లేపబడతాడని నొక్కి చెప్పే పౌలు యొక్క విధానం యిది.

యేసు సాధారణ పునరుత్థానమును గూర్చి, "… ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలోనున్న*వారందరు* ఆయన శబ్దము విని మేలుచేసినవారు జీవ పునరుత్థానమునకును కీడుచేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు" (యోహాను 5:28, 29; నొక్కి చెప్పింది నాది) అని యేసు బోధించాడు. ఫిలిప్పీయులకు 3:11లో బహుశ, "మేలుచేసి జీవ పునరుత్థానమునకు పోవువానివలే లేపబడాలని" ఆశించుచున్నట్లున్నాడు.

"జీవ పునరుత్థానము" అనేక ఆశీర్వదములను తెచ్చును. యిది అన్ని సమస్యలు తీరు సమయం, సమస్త రోగాలు స్వస్థపరచబడు సమయం, సమస్తమైన దౌర్భల్యము – (నైతికంగా మరియు శారీరకంగా) వైదొలగు సమయం, మరియు సమస్త దోషములు ఎప్పటికి సరియైనవిగా మారు సమయం.[6] ఏదిఏమైనప్పటికీ, పౌలుకు, క్రీస్తును సంపూర్ణముగా ఎరుగుటకంటే మరే ఆశీర్వాదమును ఎక్కువైనది కాదు!

11వ వచనమును మనము విడుచుటకు ముందు, "ఏ విధముచేతనైన" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదమును గూర్చి కొన్ని మాటలు తప్పనిసరిగా చెప్పవలెను. ఈ తర్జుమా 10వ వచనమునుండి 11వ వచనానికి ఒక మృదువైన మార్పును అందిస్తుంది: "ఆయన మరణ విషయములో సమానానుభవముగలవాడనై అయనను, ఆయన పునరుత్థాన బలమును ఎరుగు నిమిత్తము … ." వాస్తవానికి, ఈ మార్పు NASBలో సూచించినంతగా మూల భాషలో స్పష్టంగా లేదు.[7] ఆ వాక్య భాగము "అయితే" (*ei*) అని అర్థమిచ్చు పదముతో మరియు "ఎలాగు" లేదా "ఏ విధంగానైనను" (*pos*) అను అర్థమిచ్చు పదముతో ప్రారంభమగుచున్నది. నేను కిలిగియున్న NASB ప్రతిలో, 11 వచనముపై ఈ గమనికను కలిగియుంది: అక్షరార్థంగా "ఏవిధముచేనైనను." KJV వచనమును "ఏవిధముగానైనను" అను పదముతో ప్రారంభమగుచున్నది. NIV "మరియు కాబట్టి ఏవిధముచేతనైనను" అని కలిగియుంది. RSVలో "సాధ్యమైతే" అని ఉంది.

"అయితే," "ఏవిధముచేతనైనను," "సాధ్యమైతే" అనే పదాల ప్రయోగం కొందరు పౌలు ప్రభువుతో కూడ లేచుటనుగూర్చి సందేహము కలిగియున్నాడని ఆశ్చర్యపోయిరి. యితర లేఖన భాగాలు పౌలు ఈ విషయంలో ఎటువంటి అనిశ్చయతకు తావువివ్వలేదు అని సూచించుచున్నాయి (2 తిమోతి 4:8). ఫిలిప్పీయులకు వ్రాసి పత్రిక ప్రారంభములో, ఆయన చనిపోతే "ప్రభువుతో కూడా నుందును" అనే నమ్మకాన్ని వ్యక్తపరిచాడు (1:23). అయితే

ఆయన "ఏవిధముచేతనైనను" అనే మాటను ఎందుకు ఉపయోగించాడు? అనేక రచయితలు, పౌలు *వినయమును* వ్యక్తపరుస్తున్నాడు కాని సందేహమును కాదు – అనగా ఆయన మరలా తాను తన క్రియలచేత కాక దేవుని యొక్క కృపను బట్టి రక్షించబడ్డాడని తెలియపరచాడు: "నీతిమంతుడే రక్షించబడుట దుర్లభమైతే" (1 పేతురు 4:18) అని తెలిపినప్పుడు పేతురు కూడ అదే ఆలోచనాకృతిని తెలియజేశాడు.

ఈ భాగమును ముగించే ముందు, మనము దాని చర్చనీయాంశమునకు వెళ్ళవలసిన అవసరం యుంది: పౌలు క్రీస్తును ఎరుగుట పై దృష్టిని కేంద్రీకరించాడు. అదే నేడు మన జీవితాలకు కూడ ప్రాథమికమైన దృష్టిసారించే విషయం కావాలి. యేసు మాటలను, అనుసరించితే, యిది నిత్య జీవము: "నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" (చూడు యోహాను 17:3).

## బహుమానముపై దృష్టిసారించుట (3:12–14)

యిదియే మనలను మన పాఠము యొక్క కేంద్రస్థానానికి తీసుకొనివస్తుంది:

> ఇదివరకే నేను గెలిచితిననియైనను, ఇదివరకే సంపూర్ణ సిద్ధి పొందితిననియైనను నేను అనుకొనుట లేదుగాని, నేను దేని నిమిత్తము క్రీస్తు యేసుచేత పట్టబడితినో దానిని పట్టుకొనవలెనని పరుగెత్తుచున్నాను. సహోదరులారా, నేనిదివరకే పట్టుకొనియున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను; వెనుక ఉన్నవి మరచి ముందున్నవాటికొరకై వేగిరపడుచు ... (12–14 వచనాలు).

ఈ వాక్యభాగము పాఠమును ప్రారంభించు సమయంలో ఎత్తిచూపినటువంటి వచనాలను కలిగియుంది. ఆ మాటలవైపు మనము మరీ పరిశీలించి చూసినట్టయితే పౌలు యొక్క "ఒక్క విషయములో" చాలా వాస్తవాలను కలిగియుండుటను చూసెదము. ఇది పౌలు జీవితము యొక్క అన్నికోణాలను కలిగియుంది: ఆయన వర్తమానము, ఆయన గతము, మరియు ఆయన భవిష్యత్తు.

### ప్రస్తుతం: వినయం అవసరమైయుంది

పౌలు యూదుడైయున్నటువంటి గత జీవితం (4–6 వచనాలు) మరియు ఎలా తనకు కలిగినవాటినన్నింటిని ప్రభువుకొరకు సమర్పించుకొన్నాడో వ్రాయుచున్నాడు (7, 8 వచనాలు). పౌలు సంపూర్ణతను గూర్చి చెప్పుకొంటున్నాడని కొందరు ముగింపునకు వచ్చారు, అందుకనే యిదివరకే నేను గెలిచితిననియైనను, "ఇదివరకే సంపూర్ణ సిద్ధిపొంది ..." (12ఎ వచనం) అని తెలియజేయుచున్నాడనిరి. "దీనిని" అనే పదము NASBలో ఇటాలిక్స్‌లో ఉంది. యిది తర్జుమాదారులచే చేర్చబడినది అని తెలియజేయుటకు అట్లు వ్రాయబడినది. అక్షరార్థముగా చూస్తే పౌలు, "తాను యిదివరకే నేను పొందితినని కాదు" అని చెప్పుచున్నాడు. అయితే "యిదివరకే పొందినది ఏమిటి"? 12 వచనాన్ని 11 వచనముతో జతపరుస్తూ, మొదట యిది పునరుత్థానము అనగా పౌలు యింకను అనుభవించని పునరుత్థానమును గూర్చి మాట్లాడుచున్నట్టుగా కనబడుచున్నది. ప్రకటించడానికి ఈ సత్యము చాలా స్పష్టముగా కనబడుచున్నది; కానీ కొందరు పునరుత్థానము గడిచిపోయినది అని చెప్పు అబద్ధ

బోధకులతో పోరాడుచున్నట్టుగా అనుకొనిరి (2 తిమోతి 2:18 చూడు). ఏదిఏమైనప్పటికి, 12 వచనమును పౌలు చెప్పినవాటన్నింటితో జతపరిచినట్టయితే బహుశ ఆయన తాను యింకను సంపూర్ణముగా యేసును గూర్చిన జ్ఞానము పొందలేదని, పునరుత్థానమునందు దానిని పొందుదునని ఒప్పుకొన్నట్టు చెప్పుకొన్నాడు.

పౌలు కొనసాగిస్తూ, "... ఇదివరకే సంపూర్ణ సిద్ధిపొందితిననియైనను నేను అనుకొనుట లేదు." "సంపూర్ణముగా" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదముయొక్క మూలమేదనగా *telos* అనగా "ముగింపు." అనగా ఏదైతే "సంపూర్ణమైయుందో" అది దాని "ముగింపునకు" చేరుకున్నది; దానియొక్క ఉద్దేశమును నెరవేర్చింది.[8] మన పాఠములో పౌలు రెండు ఉద్దేశాలతో ఈ మాటను ఉపయోగించాడు. 12 వచనములో పౌలు మనము సాధారణంగా ఉపయోగించునట్టు యింకను "సంపూర్ణము" కాలేదని తెలియజేయుచున్నాడు. అట్టి సంపూర్ణత – ఆయనకు ఏమి కావలెయునో అదంతయు అగును – కాని ప్రభువు అతనిని మృతులలోనుండి లేపువరకు అది సంభవించదు. పౌలు 12 వచనము యొక్క ఆలోచనను "సహోదరులారా నేనిదివరకే పట్టుకొనియున్నానని తలంచుకొనను" అని చెప్పుటద్వారా 13వ వచనములో తిరిగి పునరుద్ఘాటించాడు. (గ్రీకు వాక్యభాగములలో 3:13లో, "నేను, నాకు నేను" అనే మాటలు దానియొక్క ప్రధాన్యతను నొక్కిచెప్పడానికి వాక్యభాగము యొక్క ప్రారంభములో ఉంచబడినది.) పౌలు ప్రభువు తననేమి – సాధించాలని కోరికొనియున్నాడో వాటిని – "పట్టుకొనలేదు" – అనగా వాటిని సాధించలేదు.

యిక్కడ మనకొక పాఠము ఉంది. పౌలు నూతన నిబంధనలో చాలా గొప్ప వ్యక్తి లేదా, క్రీస్తు తరువాతటి వ్యక్తి. ఆయన యొక్క పరిచర్యను మరియు ఆయన చేసిన ప్రయాణాలను గూర్చి ఆలోచించండి, ఆయన యొక్క రచనలను మరియు ఆయన చూపిన ప్రభావము గూర్చి ఆలోచించండి. బహుశ ప్రపంచాన్ని క్రీస్తు తరువాత పౌలుకంటే మరెవరును ప్రభావితం చేసియుండకపోవచ్చు. అయినప్పటికి – ఆయన తన యొక్క ఆత్మీయ గమ్యానికి చేరుకొనియున్నానని అనుకొనలేదు. నేను నివసించు ప్రాంతములో పౌలు "దానిని యింకను సాధించలేదు" అని చెప్పియుండేవాళ్ళము. అపొస్తలుడైన పౌలు సంపూర్ణతను ప్రకటించుకొనలేదు, మనము ప్రకటించుకొనలేము. దృష్టిసారించిన జీవితమును నడి పించుటకు, మనము ఆత్మీయంగా ఎక్కడున్నామనే వాస్తవ దృష్టిని కలిగియుండాలి – ఎంతదూరం ప్రయాణించాము, యింకా ఎంత దూరము ప్రయాణించాలనే యథార్థమైన దృష్టిని కలిగియుండాలి.

బైబిల్, మరణమువరుక మనము ఆత్మీయంగా ఎదుగుతుండవలెనని పిలుపునందించుచున్నది (ఎఫెసీయులకు 4:15; 2 పేతురు 3:18). ఒక చెట్టు ఎదుగుటను ఆగిపోయినప్పుడు, అది మృతమైనదగును. ఒక కథ ఈ విధముగా చెప్పబడింది, 91వ యేట సుప్రీమ్ కోర్ట్ న్యాయమూర్తి ఓలివర్ వెన్‌ల్డ్ హోమ్స్ (1841–1935) గ్రీకు భాషలో తత్వజ్ఞాని అయిన వాని యొక్క మాటలను చదువుచున్నాడు. "ఎందుకు" అని ఆయనను అడిగినప్పుడు ఆయన "నేను నా మనస్సును యౌవ్వనముగాను మరియు ఉత్సాహముగాను యుంచుకోవాలనుకొంటున్నాను" అని సమాధానమిచ్చాడు. మనము ఈ లోకములోనికి వచ్చినప్పుడు దేవుడు మనము శారీరికముగా మరియు మానసికంగా ఎదగాలని ఆశించాడు. మనము మరలా జన్మించినప్పుడు (యోహాను 3:3, 5), దేవుడు మనము ఆత్మీయంగా

ఎదగాలని కోరుకొనుచున్నాడు. ఎల్లప్పుడు మనము నేర్చుకొనవలసినది చాలా ఉంది, ఎల్లప్పుడు మనము చేయవలసినది చాలా ఉంది, మరియు యింకా ఎక్కువగా అభివృద్ధి పొందవలసినది ఎల్లప్పుడు ఉంది. ప్రస్తుతానికైతే, మనకు వినయత కావాలి.

**వర్తమానానికి: క్షమాపణ అవసరమైయుంది**

ఆత్మీయంగా తాను ఏమైయుండాలో దానిని యింకను పొందలేదనే వాస్తవాన్ని పౌలు ఎట్లు ఎదుర్కొనగలిగాడు? దానిని ఎదుర్కొన్న విధానాలలో ఒకటి: *ఆయన "వెనుక ఉన్నది మరచి" (13బి వచనం).* తన గతములోని అన్నింటిని పౌలు మరచిపోలేదు. దేవుని గూర్చిన తన జ్ఞానాన్ని ఆయన మరచియుండలేదు. దేవుని కృపచేత పౌలు ఎట్లు రక్షించబడి యుండెనో ఆయన మరచియుండలేదు. జీవితము తనకు బోధించిన వాటినన్నింటిని ఆయన మరచియుండలేదు. అవి ఎంత కష్టముగా యుండినప్పటికి ఆయనేమైయున్నాడో అట్లుండుటకు అది సహకరించెను. అయితే పౌలు మరచినదేమిటి?

ఆయన గతకాలము యొక్క విజయాలను మరచియున్నాడు. యూదుడిగా ఆయన సాధించినవాటిని ఆయన జ్ఞాపకముంచుకున్నాడు (4-6 వచనాలు). క్రైస్తవుడిగా ఆయన చేసిన త్యాగమును గూర్చి ఆయన మాట్లాడెను (7, 8 వచనాలు). ఆయన క్రీస్తునకు జయించినవారిని, తాను చేసిన పరిచర్య సంబంధమైన ప్రయాణాలను, మరియు ప్రభువు కొరకు ఆయన సహించినవాటి యొక్క జాబితాను తెలియజేసియుండవచ్చు - అలాగే ఆయన సాధించిన వాటిపై ఆయన నిలిచియుండవచ్చు, కానీ అలాగు పౌలు చేయలేదు. అవన్నీయూ ఆయన వెనుకనున్నవే.

దేవుడు మనలను విజయంతో దీవించినట్టయితే, పూర్వము సాధించినవాటిని బట్టి సంతృప్తి చెందియుండుటలో ప్రమాదం ఉంది. సార్దిస్ పట్టణములోని ఉన్న సంఘము "జీవించి"యున్నదనే పేరుకలదుకానీ, అయితే యేసు దానికిచ్చిన పేరేమనగా "మృతుడవే" (ప్రకటన 3:1). క్రీస్తు శరీరంలోని క్రైస్తవులు స్పష్టంగా గత పేరు ప్రతిష్ఠలో కొనసాగుటకు యిష్టపడిరి.

పౌలు కూడ గత అపజయాలను మరచియున్నాడు. గత జీవితంలో యూదుడిగా తాను సాధించిన వాటిని తెలియజేస్తూ, ఆయన సంఘమును హింసించుటను గూర్చియు కూడ జ్ఞాపకం చేసాడు (ఫిలిప్పీయులకు 3:6). ఒక క్రైస్తవుడుగా, ఆయన యింకను "పొందియుండుట" లేదు, అనగా "సంపూర్ణసిద్ధిపొందితినైనను అనుకొనలేదు" (12 వచనం). మరియు యిది వరకే "పట్టుకొనియుండలేదని" పౌలు తెలియజేసాడు (13 వచనం). పౌలు ప్రతి దినము ప్రతిక్షణం తానేమి సాధించును, లేదా తానేమి సాధించకుండయున్నాను అనువాటిని గూర్చి చింతించుచూ గడిపియుండవచ్చు. కానీ ఆయన ఈ రీతిగా తన సమయాన్ని వృథా చేయలేదు. ఆయన తన పాపములకు పశ్చాత్తాపము పొందిన తరువాత ఆయన దేవుని కృపయందు విశ్వాసముంచి తన వెనుకనున్నవాటిని విడిచిపెట్టియున్నాడు.

చాలామంది తమ గతజీవితాన్ని వర్తమాన జీవితము ద్వారా భవిష్యత్ జీవితమును నాశనమగులాగున అనుమతించుదురు. కొందరు గత జీవితపు అపజయాలతో లేదా గత జీవితపు పాపములనుబట్టి అపరాధములలో విషాదమయము చేసుకొందురు. గత జీవితంలో మీరు విఫలమయినట్టయితే - మనమందరము కూడా మీ అపరాధములను బట్టి

మారుమనస్సునొందుడి, మిమ్మును క్షమించమని దేవునిని అడుగుడి, మేలు చేయులాగున దేవుడు మీకు సహాయము చేయునట్లు బ్రతిమాలుడుకొనుడి; అప్పుడు ముందుకు సాగండి. జపాన్ వారి ఒక సామెత ఈ విధంగా తెలుపుతుంది, "ఏడుసార్లు పడి పోండి; కానీ ఎనిమిదిసార్లు నిలబడండి!" యితరులు గత జీవితంలో తమయెడల దురుసుగా ప్రవర్తించిన విధానాన్ని బట్టి ద్వేషములో లేదా దుఃఖముతో నిండియుంటారు. మీ ఆలోచనలపై ఆధిపత్యము కలిగియుండులాగున యితరులు చేయుదానిని అనుమతినిచ్చినప్పుడు, నీవు నీ జీవితం యొక్క వ్యక్తిగతమైన అదుపును యిచ్చివేతువు. నీ జీవితాన్ని వెనుకకు తీసుకో. మీ యెడల దురుసుగా ప్రవర్తించినవారియెడల మంచి వైఖరిని కలిగియుండునట్లుగా సహాయము చేయమని దేవునిని అడుగుము, అటు తరువాత నీ జీవితమును కొనసాగించుము. యింకను యితరులు తాము గతకాలంలో జీవించిన జీవితమువైపు చూసి తిరిగి ఆ మార్గములో ప్రయాణించులాగున శోధించబడెదరు. ఈ స్థితిలో యేసు యొక్క హెచ్చరిక సరియైనదిగా యున్నది: "నాగటి మీద చెయ్యిపెట్టి వెనుకతట్టు చూచు వాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడుకాడని వానితో చెప్పెను" (లూకా 9:62).

మనము ముందుకు సాగేముందు, "వెనుక ఉన్నది లక్ష్య పెట్టక" అని చెప్పుటలో పౌలు యొక్క *అర్థమేమైయున్నదో* తప్పక ప్రశ్నించివలెను? ఆయన తన జ్ఞాపకమునుండి గతమును తుడిచివేసాడని అర్థమా? దేవుడు మన పాపములను క్షమించినప్పుడు ఆయన ఎన్నటికి "జ్ఞాపకము చేసుకొనడని" బైబిల్ మనకు బోధించుచున్నది (హెబ్రీయులకు 8:12; 10:17); అనగా దేవుడు తన జ్ఞాపకములలోనుండి వాటిని తుడిసివేయుటయని దాని అర్థమా? కాదు. బైబిలు పూర్తిగా దేవునిచే ప్రేరేపించబడినదై యింతకు ముందు క్షమించబడిన పాపముల యొక్క లెక్కను కలిగియుంది. దేవుడు మన పాపములనుండి మనలను క్షమించినప్పుడు ఆయన "ఎన్నటికి వాటిని జ్ఞాపకము చేసుకొనడు" అనగా, ఆయన ఎన్నటికిని తాను మరచిన పాపములకు బాధ్యత వహించవలసి ఉండాలని నన్ను కోరడు; అనగా అవి ఎన్నడును జరగనట్టుగా *ఆలోచించును.* పౌలు చాలా స్పష్టంగా తన యొక్క గతజీవితాన్ని మరచియుండలేదు, ఎందుకనగా 13 వచనము తరువాత వెంటనే వచ్చు వచనాలలో ఆయన వాటిని గూర్చి ప్రస్తావించాడు. అయితే ఆయన వెనుకనున్నవాటిని లక్ష్యపెట్టక అనుటలోని ఆయన అర్థమేమి?

- ఆయన గతముపై నిలిచియుండలేదు.
- ఆయన ఆలోచనలను ఆయన గతమును అధిగమించులాగున అనుమతించలేదు.
- వర్తమానములో ఆయన చేయుదానినుండి వైదొలగులాగున ఆయన గతాన్ని అనుమతించలేదు.

3:12-14 వచనాలలో, పౌలు ఒక పరుగుపందములో పరుగెత్తువానిని గూర్చి అలంకారముగా ప్రస్తావించెను.[9] గతమును మరచుటను గూర్చిన పౌలు యొక్క నిర్ణయము ఈ అలంకారముతో రెండు విధాలుగా సంబంధాన్ని కలిగియుంది: మొదటిగా, ఒక పందెములో పరుగెత్తుటకు, పరుగెత్తువాడు తనపై ఉన్న బరువైన వాటిన్నంటిని ప్రక్కన పెట్ట

వలసినవాడైయున్నాడు (హెబ్రీయులకు 12:1). పౌలు క్రైస్తవ పరుగును ఆరంభించినవాడై, మృతమైన తన గతాన్ని ప్రక్కన బెట్టియున్నాడు, రెండవదిగా, ఒక పందెములో పరుగెత్తువాడు, తన దృష్టినంతటిని ముందున్న వాటిపై మాత్రమే, తప్పక వెనుకనున్న వాటిపైనుంచరాదు. వెనుకకు చూచు పందెగాడు మంచిగా పరిగెత్త లేడు: అతని మతిభ్రమించును, అతని అడుగులు ఆగిపోవును. అతను తొట్రిల్లి పడిపోవచ్చు. మనము చూసినట్టు, పౌలు తన భవిష్యత్తుపై దృష్టిసారించెను.

ప్రాచీన గ్రీకులో ఒక ఉపాధ్యాయుడు దూరదృష్టి కలిగిన ఒక విద్యార్థికి యిలా చెప్పాడు, "నేను నీకు మంచిగా జ్ఞాపకముంచుకొనుటను నేర్పిస్తాను." దానికై విద్యార్థి: "వద్దు, నాకు మరచిపోవుట నేర్పించుము" అని అడిగాడు.[10] మనలో చాలామంది మనము జ్ఞాపకముంచుకొనవలసిన విషయాలను మరచిపోతాము, మరచిపోవలసిన విషయాలను జ్ఞాపకముంచుకొంటాము. "గతమును మరచిపోయి – వర్తమానములో జీవించులాగున నేర్పించుము" అని ప్రభువును ప్రార్థించవలసినవారమైయున్నాము.

**భవిష్యత్తుకు: వృద్ధి అవసరమైయున్నది!**

కొందరు గతాన్ని జ్ఞాపకము చేసుకున్నప్పుడు వారి మతిభ్రమించును లేదా నిరుత్సాహపడుదురు – కానీ పౌలు ఆలాగు చేసియుండలేదు. *"అయితే ఒకటి చేయుచున్నాను; వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు"* (13బి, సి; వచనం నొక్కి చెప్పింది నాది). వెనకటి వచనములోని పదజాలముతో యిది సరిసమానమైనదిగాయుంది: "నేను దేని నిమిత్తము క్రీస్తుయేసుచేత పట్టబడితినో దానిని పట్టుకొనవలెనని పరుగెత్తుచున్నాను" (12బి వచనం).

12 మరియు 13 వచనాలలో, రెండు పదాలు పౌలు సాధించవలసిన లక్ష్యాన్ని మార్చిన ఉద్దేశమును గూర్చి వర్ణించుచున్నాయి. 12 వచనంలో "నేను ముందున్న వాటికొరకు" అని తర్జుమా చేయబడిన *dioko* అనే గ్రీకు పదము 6వ వచనములో సంఘమును హింసించుటను గూర్చి వర్ణించుటకు పౌలు ఉపయోగించినాడు. ఆయన తన లక్ష్యాన్ని "అదే ఏక ఉద్దేశముతో మరియు విడువని ప్రయత్నముతో; యింతకు మునుపు సంఘాన్ని హింసించుటలోగల అదే పట్టుదలతో వెంబడించుచున్నాడు."[11] 13వ వచనములో "వేగిరపడగా" (Gk.: *epekteinomenos*) తర్జుమా చేయబడిన గ్రీకు పదము యొక్క అర్థమేమనగా, "ముందుకు సాగుచూ." ఈ అలంకారికంలో, ఒక పందెగాడు తన పరుగులో గెలుచుటకు తన ప్రతి కండరాన్ని సాగదీయును. పరుగు ముగింపు స్థానం వద్ద గల టేపును త్రెంచుటకు ముందుకువాలు పోటిదారుని ఉద్దేశమును నేను చూచితిని. బహుశ మనము కూడ అటువంటి వారమైయుండవలసినవారమై యున్నాము.[12] సంవత్సరాలుగా అనేకులు, గొప్ప దృఢసంకల్పముతో ప్రాపంచిక లక్ష్యాలను సాధించుటకు "ముందుకు సాగేటివారిని" ఎరుగుదును. కొందరిని మాత్రమే ఆత్మీయ లక్ష్యాలను సాధించుటకు అదే ఆశతో సాగేవారిని చూచితిని.

ఏ లక్ష్యమువైపు ఆపొస్తలుడైన పౌలు ప్రయాసపడుచున్నాడు? తన లక్ష్య సాధనలోని కొంత భాగం ఈ జీవిత కాలములోని భాగమై ఉంది. పదగారడి కలిగిన 12 వచనమును ఒకసారి గమనించుము, "... నేను దేని నిమిత్తము క్రీస్తు యేసుచేత పట్ట*బడితినో* దాని

పట్టుకొనవలెనని పరుగెత్తుచున్నాను" (నొక్కి చెప్పింది నాది). పౌలు యేసు క్రీస్తు చేత దమస్కు మార్గములో పట్టబడి, తనకు బాప్తిస్మము యిచ్చులాగున ఒక సువార్తికుని పంపి ప్రభువు పౌలును ఏమి చేయగోరుకుంటున్నాడో ఆయనకు తెలియజేసెను. అన్యజనులకు అపొస్తలుడుగా "చీకటిలోనుండి వెలుగులోనికి సాతాను అధికారమునుండి దేవుని వైపుకును త్రిప్పునట్టుగా" పంపబడియున్నాడని పౌలుకు తెలియజేయబడింది (అపొస్తలుల కార్యములు 26:17, 18ఎ; అపొస్తలుల కార్యములు 9:15, 16; 22:15; రోమీయులకు 11:13; 1 తిమోతి 2:7 చూడు). అతను ఎందుకు "పట్టబడ్డాడో" దానిని "పట్టుకొనవలనని" ఉన్నాడని పౌలు చెప్పినప్పుడు, పౌలు తనకు అప్పగించబడిన పరిచర్యను తుదముట్టించాలని తెలియజేయుచున్నాడు. తన జీవితమునకు ప్రభువుయొక్క ఉద్దేశము తను జీవించుటకు హేతువైయింది.

ఇక్కడ రెండు పాఠాలు కనుగొనబడ్డాయి: మొదటిగా, పౌలును "పట్టుకొనుటలో" ప్రభువు మొదట ప్రారంభించెను. పౌలు యొక్క స్వేచ్ఛా చిత్తమునకు భంగము కలుగునట్లుగా, ఇబ్బందికరముగా పట్టుకొనలేదు – క్రీస్తు మన జీవితములలో ప్రక్రియను జరిగించుటకు ముందు మనము మన సమ్మతిని తెలియజేయవలసినవారమైయున్నాము – కానీ మనలను "పట్టుకొనుటలో" కూడ ప్రభువు మొదటి అడుగును తీసుకొనును. మనము మొదట ఆయనను ప్రేమించి, తిరిగి మనలను ఆయన ప్రేమించునట్లు చేయలేదు. కానీ దానికి బదులు, ఆయనే మొదట మనలను ప్రేమించెను. గనుక మనము ప్రేమించుచున్నాము (1 యోహాను 4:19 చూడు). తండ్రి తన కుమారుని పంపులాగునను మనము ప్రేమలో మన విధేయతను వ్యక్తపరచలేదు కానీ మనము యింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయాడు (రోమీయులకు 5:10 చూడు). యిది నిజమైయున్నందుకై దేవునికి కృతజ్ఞతలు!

రెండవ పాఠము ఏదనగా, పౌలు జీవితానికి క్రీస్తు కలిగియున్న ప్రణాళిక, మరియు పౌలు దానిని నెరవేర్చుటను గూర్చియైయుంది. మన జీవితాలకు కూడ దేవుడు ప్రణాళిక కలిగియున్నాడు. ప్రణాళికలో ఒక భాగము సాధారణమైనది: దేవుడు మనలను రక్షించుటకై మనలను "పట్టుకొనెను"; దేవుని ప్రణాళికలో యిది ప్రాముఖ్యమైన భాగము. తన ప్రణాళిక యొక్క రెండవ భాగము వ్యక్తిగతమైనది. రోమీయులకు 12, 1 కొరింథీయులకు 12, మరియు యితర వాక్యభాగములు దేవుడు తన మనస్సులో మనలో ప్రతి ఒక్కరికై కలిగియున్న ప్రణాళికలను సూచించుచున్నది.[13] ప్రతి క్రైస్తవుడు తన ప్రత్యేకమైన పరిచర్య ఏమిటో నిర్ణయించుకోవాలి, దానిని నెరవేర్చుటకై తన శక్తివంచనలేకుండా పని చేయాలి. పౌలువలే మనకై దేవుడు కలిగియున్న ప్రణాళిక మనము జీవించుటకై కారణమైయుండవలెను.

తిరిగి మనము పౌలు యొక్క లక్ష్యమును గూర్చిన చర్చకై వెళ్ళినట్టయితే, యిది ఈ ప్రపంచము యొక్క కోణాన్ని కలిగియుంది – తాను ఏమైయుండాలని దేవుడు కోరుకున్నాడో అట్లుండుట – అయితే యిందులో తరువాత రానున్న లోకము కూడ యిమిడియుంది. 3వ అధ్యాయములో పౌలు కొనసాగిస్తూ, "క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని గురియొద్దకే పరుగెత్తుచున్నాను" (14 వచనం). "పరుగెత్తు" అనేది 12వ వచనములోగల గ్రీకు పదమైన *dioko*తో సరిసమానమైయున్నది. "గురి" (a form of *skopes*) అని తర్జుమా చేయబడినది "చూడు లేదా చూచు" అని అర్థమిచ్చు

పదము యొక్క నామవాచకము రూపంలో ఉంది (*skopeo* యొక్క రూపము). ఈ పదమును మనము *telescope* (దూరముగా ఉన్నవాటిని చూచుటకై) మరియు "microscope" (చిన్నవాటిని చూచుటకు) అను వాటిలో ఉపయోగించబడినది. *Skopos* అనునది "కనులను నిలుపవలసిన గురిని సూచించుచున్నది."[14] మరలా అలంకారమేమనగా పందెములో పరుగెత్తువాడు తను ముగించవలసిన గీతపై తన కన్నులను నిలుపును అన్నదానిని జ్ఞాపకం చేసుకుందాము (హెబ్రీయులకు 12:2 చూడు).

ఏది ఏమైనప్పటికి, పందెములో ముగింపు లైనువద్దకు చేరుకొనుట దానికదే ముగింపు కాదు. జయించవలసిన బహుమానము కూడ గలదు. పౌలు తాను గురియొద్దకు పరుగెత్తుచున్నాడని చెప్పాడు, "క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని గురియొద్దకు పరుగెత్తుచున్నాను." నేడు బహుమానము మెడల్ అయియుండవచ్చు; కానీ పౌలు దినములో బహుమానమేమనగా సాధారణముగా త్వరగా వాడిపోవునటువంటి పూలమాలను బహుకరించేవారు. పౌలు ఎన్నడును వాడిపోని బహుమానముకొరకై ఎదురుచూచుచున్నాడు (1 కొరింథీయులకు 9:24, 25; 2 తిమోతి 4:7, 8; 1 పేతురు 1:4 చూడు). ఆయన ఆ బహుమానమును "పరసంబంధమైన పిలుపుగా" సూచించాడు. దేవుడు మనలను సువార్త ద్వారా పిలుచుచున్నాడు (2 థెస్సలొనీకయులకు 2:14), మరియు తనతో కూడ పరలోకములో యుండునట్లు ఆహ్వానించుచున్నాడు (ప్రకటన 21:3, 4 చూడు). పరసంబంధమైన బహుమానమును గూర్చిన వివరణలోనికి వెళ్ళలేదు, కానీ ఈ వివరణను పరిగణలోనికి తీసుకొన్నాడు:

> ... అకస్మాత్తుగా భూసంబంధమైన ద్వారములు దానియొక్క సమస్త పోరాటాలు, శ్రమలు, మరియు బలియాగములు పరలోక సంబంధమైన మహిమచే నింపబడతాయి. ఒక దాని తరువాత ఒకటి ఆత్మీయ చిత్రాన్ని మనస్సును నింపి దానిని పైకెత్తును: ప్రభువు స్వయంగా "బలా నమ్మకమైన!" అనుట; "ఆ రోజున నీతిమంతుడైన న్యాయాధిపది నాకు ప్రసాదించు నీతి కిరీటము"; "ఎన్నటికిని వాడబారని మహిమ కిరీటము", ప్రధాన కాపరి బహుమానము, అన్నింటికంటే పైగా తన సేవకులు తన్ను ఆరాధించు అవకాశం, ఆయన ముఖమును చూస్తూ, వారి నొసటిలపై వారి పేర్లు వ్రాయబడియుండడము, రక్తము శుభ్రపరచిన అంగీ, ముగింపులోని దేవుని ప్రత్యక్షత, ఇవన్నియు, దీనికి అధనంగా "ఏ కన్నులు చూడని, ఏ చెవులు వినని, ఏ మనుష్యుని మనస్సు తలంచని, దేవునిని ప్రేమించిన వారి కొరకు సిద్ధపరచినవి."[15]

మీరు నేను పైనున్నవాటి పై మనస్సు నిలుపవలసినవారమైయున్నాము. పౌలు కొలొస్సయులకు వ్రాసినప్పుడు, ఆయన వారు క్రైస్తవులుగా మార్పునొందుటను గూర్చి మాట్లాడెను: "మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతి పెట్టబడినవారై ... విశ్వాసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి" (కొలొస్సయులకు 2:12). కొన్ని వచనాలు తరువాత పౌలు ఈ మాటలను చేర్చెను, "మీరు క్రీస్తుతో కూడ లేపబడినవారైతే <u>పైనున్న</u> *వాటినే వెదకుడి*; అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు. <u>పైనున్న</u> *వాటి మీదనేగాని* భూసంబంధమైన వాటిమీద మనస్సుపెట్టుకొనకుడి" (కొలొస్సయులకు 3:1, 2; నొక్కి చెప్పింది నాది).

## నిజమైన అక్కర

పౌలు తనను గూర్చియు మరియు తన జీవితము యొక్క దృష్టిని గూర్చి మాట్లాడుచున్నాడు. 4వ వచనమునుండి 14వ వచనము వరకు మనము మరలా మరలా కనీసం 11 సార్లు ఏకవచనములను ("నేను," "నా," "నా యొక్క") కనుకొందుము.[16] అనగా పౌలు తన పత్రిక చదువువారిని గూర్చి మరిచిపోయాడని దీని అర్థము కాదు. 15వ వచనములో ఆయన ఒక్క సారిగా ఏక వచనమునుండి బహువచనానికి మారియున్నాడు: "*కాబట్టి* మనలో సంపూర్ణులమైన వారమందరు ఈ తాత్పర్యమే కలిగియుందుము" (15ఎ వచనం; నొక్కి చెప్పింది నాది). పౌలు యొక్క జీవిత దృష్టి ఫిలిప్పీయుల యొక్క జీవితముల యొక్క దృష్టియైయుండవలసియున్నది.

12వ వచనములో "ఇది వరకే నేను గెలిచితిననియైనను; ఇదివరకే సంపూర్ణసిద్ధి పొందితిననియైనను నేను అనుకొనుటలేదు ..." అని చెప్పినందున పౌలు యొక్కయు మరియు యితరుల యొక్క సంపూర్ణతను వర్ణించుటకు ఉపయోగించిన "సంపూర్ణ" అనే పదము ఆశ్చర్యకరముగా వచ్చియున్నది. ఒక దానికొకటి విరుద్ధముగా కనబడుచున్న ఈ మాటలు ఒక సర్వసాధారణమైన వివరణను కలిగియుంది: ఒక పదము అది ఉపయోగించిన దానినిబట్టి, వేరు వేరు అర్థాలను కలిగియుంటుంది.[17] 12వ వచనములో "సంపూర్ణము" అను పదము యొక్క అర్థము: "నిర్దోషి" అని. 14వ వచనములోని ఈ మాట ఈ జీవితములో సాధించదగిన జీవిత సంబంధమైన సంపూర్ణతను సూచించుచున్నది. "పరిణితి" అనే మాట ఈ ఆలోచనను వ్యక్తపరుస్తుంది (1 కొరింథీయులకు 14:20; హెబ్రీయులకు 5:14 చూడు). RSV 12వ వచనములో "సంపూర్ణము" అనియు మరియు 15 వచనములో "అభివృద్ధి" అని ఉంది. ఎర్లర్ పామర్ యిలా చెప్పాడు, "దీనిలో పౌలు భాగములోని మాటలపై ఉద్దేశ పూర్వకమైన మాటల గారడియున్నదని చెప్పాడు, అదేమనగా: మీరు అభివృద్ధి చెందినవారైతే మీరు సంపూర్ణులుకారని మీకు తెలుసు; మీరు సంపూర్ణులనుకొంటే మీరు అభివృద్ధి చెందినవారు కారు."[18]

## సాధువైన సవరణ

తాను వ్రాయుచున్నదానితో అనేకమంది అభివృద్ధి చెందిన క్రైస్తవులు ఏకిభవించాలని ఆశించాడు, కానీ వారిలో చాలమంది ఆ విధమైన ఆత్మీయ అభివృద్ధి స్థితికి చేరియుండలేదని పౌలుకు తెలుసును (1 కొరింథీయులకు 3:1 చూడు). ఆ పరిపక్వత యొక్క ఒక లక్షణమేమనగా, దేవుని వాక్యమును చాలినంతగా గ్రహించకుండుట. 15వ వచనము చివరి భాగములో విశదముకాని దానిని పౌలు ప్రస్తావించెను: "దేని గూర్చియైనను మీకు వేరు తాత్పర్యము కలిగియున్నయెడల అదియు దేవుడు మీకు బయలుపరచును." కొందరు పౌలు యిక్కడ వ్యంగ్యాన్ని లేదా వక్రోక్తిని ఉపయోగించుచున్నాడనుకొనిరి; అనగా ఆయన చాలా సన్నిహితమైన మనస్తత్వము కలిగి సమ్మతించేవారికి వ్రాయుచున్నాడని మరియు వారితో "మీరు నాతో సమ్మతించకుండినయెడల, దేవుడు ఖచ్చితముగా వేరొక బయలుపాటును అందించి మీరు ముందుగా ఊహించినవాటిని మీకు దృఢపరుచునని" చెప్పినట్టుగా

అనుకొనిరి. ఒక సందర్భములో దేవుని దూత ఒక విషయాన్ని తెలుపుటకు వ్యంగ్యాన్ని లేదా వక్రోక్తిని ఉపయోగించాడు (1 రాజులు 18:27), కానీ అపొస్తలుడు ఆ విధమైన పద్ధతినే ఉపయోగిస్తున్నాడని నమ్మటానికి కారణమేమియు లేదు.

ప్రతి ఒక్కరికి దేవుడు ఎట్లు తన బయలుపాటును తెలియజేయనున్నాడని ఎలా ఆశిస్తున్నాడో ఆయన తెలియజేయుటలేదు. తీర్పు దినమున ఈ విషయమును గూర్చిన సత్యము మరియు తక్కిన విషయాలను గూర్చిన సత్యములను తండ్రి వారికి బయలు పరచుచున్న వాస్తవము తన మనస్సులో కలిగియుండవచ్చు. ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక అద్భుతములు జరుగుకాలమున వ్రాయబడింది కాబట్టి వ్యక్తిగతముగా అద్భుత రూపములో బయలుపాటు తలంచియుండవచ్చు. యింకా ఎక్కువగా చెప్పాలంటే అపొస్తలుడు దేవునిచే ప్రేరేపించబడిన యితరుల బోధకుల ద్వారా సూచించబడిన సూచనలను తన మనస్సులో కలిగియుండవచ్చును. అయితే ఏది ఏమైనప్పటికి, ఎట్టి పరిస్థితులలో రానున్న బయలుపాటు తాను యింతకు ముందే ఫిలిప్పీయులకు బయలు పరచినవాటితో విరుద్ధమైనదిగా యుండదని పూర్తి నమ్మకం కలిగియున్నాడు.

పౌలు అసమ్మతి వాదులతో బోధించు విధానమును ఉపయోగించాడు. "నేను అపొస్తలుడను! నాతో మీరు అంగీకరించకుండా ఉండుటకు మీకు ఏ అధికారముగలదు?" అని అడుగుటకు పౌలువలె అపొస్తలుల అధికారముగలవాడనై ఉంటే నేను శోధింపబడి యుండేవాడను. కొన్నిసార్లు పౌలు తన అపొస్తలత్వపు అధికారాన్ని దృఢపరచేవాడు (1 కొరింథీయులకు 14:37, 38; 1 థెస్సలొనీకయులకు 2:13 చూడు), కానీ ఈ సందర్భానికై ఆ పద్ధతిని ఆహ్వానించినట్టు స్పష్టముగా ఎన్నడును ఆలోచించలేదు. కానీ దానికి బదులు ఆయన వీటియందు సాధుగుణముగలవాడై, రానున్న కాలములో వారు దీనిని ఎక్కువగా తెలుసుకొందురని ఆయన విశ్వాసమును వ్యక్తపరిచెను.

### ఒక సాధారణమైన ఆజ్ఞ

పౌలు ఈ భాగాన్ని ఈ హెచ్చరికతో ముగించాడు: "ఆయినను, ఇప్పటివరకు మనకు లభించినదానినిబట్టియే క్రమముగా నడుచుకొందము"[19] (16 వచనం), "క్రమము" అనే పదము NASBలో ఇటాలిక్స్‌లో ఉంది, అది తర్జుమాదారుల ద్వారా చేర్చబడినదని సూచించుచున్నది. అక్షరార్థముగా పౌలు, "ఒకే విధముగా నడుచుకొందుము రండి" అని చెప్పియున్నాడు. KJV "ఒకే నియమము" అని కలిగియుంది, "నడుచుకొనుడి" అనేది గ్రీకు పదమైన *stoicheo* యొక్క రూపమునుండి తర్జుమాచేయబడింది; దీని అర్థము "వరుస" లేదా "గీత"[20] అనగా దీని అర్థము "గీతపై నడచుట."[21] అపొస్తలుడి యొక్క సూచనలు సాధారణ అన్వయింపును కలిగియుంటాయి: ఆత్మీయముగా ఏకమైయుండుటకు, మనము సాధారణమైన ఒకే అధికారమును కలిగియుండాలి. అది – దేవుని వాక్యము.

ఏదియేమైనప్పటికి, సందర్భములో, ఎదిరించువారికి పౌలు మాటలు ఒక ప్రత్యేకమైన అన్వయింపును కలిగియున్నాయి. వారిని వారు ప్రకాశింపజేసుకొనుటకు కావలసిన గొప్ప బోధకై వారికి ఒక ఖచ్చితమైన యిష్టపూర్వకమైన మనస్సు కావాలి: వారు అదనపు "వెలుగును" (బోధ) పొందబోయేముందు వారు యింతకుముందే కలిగియున్న (అనగా వారు యింతకు ముందే పొందిన) "వెలుగులో" నడువవలెను. తనకు కలిగినదానిని చేయుటకు

నిరాకరించేవాడు (యాకోబు 4:17) నేర్చుకొనాలనే మనస్సును కలిగియున్నవాడు కాడు. LBలో 3:15బి, 16 వాక్యభాగములు ఈ విధంగా ఉన్నాయి: "*మీరు కలిగియున్న సత్యమునకు పూర్తిగా విధేయులైతే* – దేవుడు మీకు బయలుపరచును అని నేను విశ్వసించుచున్నాను" (నొక్కి చెప్పింది నాది). "ఎవడైన ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చయించుకొనిన*యెడల*, ఆ బోధ దేవునివలన కలిగినదో లేదా నాయంతట నేనే బోధించుచున్నానో, వాడు తెలిసికొనును" (యోహాను 7:17; నొక్కి చెప్పింది నాది) అని యేసు చెప్పాడు. డేవిడ్ లిప్స్‌కాంబ్ పై వ్యాఖ్యానాన్ని ఈ విధంగా చెప్పాడు: "దేవుని చిత్తమును ఎరుగుటకు మరియు చేయుటకు గల నిజమైన కోరిక, దేవుని చిత్తమును చేయుటకు తప్ప మరే ఆలోచన లేకుండుట, సంపూర్ణమైన దైవ సత్యమునొద్దకు నడిపించును."[22]

**ముగింపు**

ఈ పాఠములో మనము అనేక సత్యాలను ప్రస్తావించాము, అయితే ఫిలిప్పీయులకు పౌలు చెప్పిన "*జీవిత ఆదర్శ సూత్రాన్ని*"[23] ఎన్నటికిని మరచిపోరని అనుకొనుచున్నాను. ఫిలిప్పీయులకు 3లో:

> సహోదరులారా, నేనిదివరకే పట్టుకొనియున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను; వెనుక ఉన్నవి మరచి ముందున్నవాటికొరకై వేగిరపడుచు, క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను (13, 14 వచనాలు).

దీనిని వ్యక్తిగతంగా అన్వయించుకొనుటకు మనలో ప్రతి ఒక్కరు పౌలు మాటలు నాకు ...

- నేను ఆత్మీయముగా పూర్తిగా ఏమైయుండవలెనో ఆలాగుండకుండినప్పుడు యివి నాకు ఓదార్పునిచ్చును.
- క్రైస్తవ జీవితములో నేను వెళ్ళవలసినంత లేదా దానికంటే ఎక్కువ వెళ్ళినప్పుడు యివి నాకు దిద్దుబాటుగా యుండును.
- నా జీవితం యొక్క దృష్టిని పదునుపరచుకొనుటకు యిది నాకొక పిలిపు: క్రీస్తు యొక్క వెక్తిత్వం పై కేంద్రీకరించుట, ముగింపులో నాకు లభించు బహుమానముపై, మరియు నా ప్రయాణంలో నా యెదుట ఉన్న ప్రజలపై – అభివృద్ధి చెందుతున్న ప్రజలపై లేక పరిపక్వం చెందని ప్రజలపై నా దృష్టిని సారించుటకు అవి నాకు సవాళ్ళుగా యుండును అని చెప్పెదరు.

ఈ జీవితంలో చాలా విషయాలు ముఖ్యమైనవి, కాని ఏవియు క్రీస్తును వెంబడించుట కంటే ప్రాముఖ్యమైనవి కావు. "దేవా, పౌలు వలే జీవితం పై దృష్టిని సారించిన జీవితము జీవించునట్లు సహాయము చేయుము" అని ప్రార్థించుదుము.

## సూచనలు

[1]నడిచే నాగలివంటిది అనేది గుఱ్ఱముచే లేదో కంచరగాడిదచే లాగబడును. [2]Gerald F. Hawthorne, *Word Biblical Commentary,* vol. 43, *Philippians*, ed. David A. Hubbard and Glenn W. Barker (Waco, Tex.: Word Books, 1983), 138. (Emphasis mine.) [3]10వ వచనములోని క్రమము మనము ఆశించినట్లు లేదు: శ్రమలు, మరణం, పునరుత్థానమునకు బదులు, పురుత్థానము, శ్రమలు, మరియు మరణం అని కలదు. బహుశ ఆ క్రమములో, భావము యుండియుండవచ్చు లేదా లేకుండక పోవచ్చు. [4]Robert Laidlaw in *The Reason Why*; quoted in Avon Malone, *Press to the Prize* (Nashville: 20th Century Christian, 1991), 84. [5]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary*, vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 87. [6]Hawthorne, 146. [7]బోధకులు మరియు ఉపదేశకుల యొక్క లాభముకొరకై నేను ఈ సమాచారాన్ని ముగించుచున్నాను. మీ శ్రోతలలో ఏమి పంచుకొనవలెనో మీరు నిర్ణయించుకొనవచ్చును. [8]W. E. Vine, *The Expanded Vine's Expository Dictionary of New Testament Words*, ed. John R. Kohlenberger III (Mineapolis: Bethany House Publishers, 1984), 845-46. [9]కొంతమంది రచయితలు పరుగు పందెమునకు బదులు రథముల పరుగును ఊహించుకొనెదరు. [10]Malone, 93.

[11]John A. Knight, *Beacon Bible Expositions*, vol. 9, *Philippians, Colossians, Philemon* (Kansas City, Mo.: Beacon Hill Press, 1985), 100. [12]మీరు మీ శ్రోతలకు భాగా పరిచయమున్న రన్నర్ (పరుగెత్తువాడు) గూర్చిన ఉదాహరణను చేర్చవచ్చును. [13]రోమీయులతో 12లో, ప్రత్యేకముగా 4 నుండి 8 వచనాలు గమనించండి. మొదటి కొరింథీయులకు వ్రాసిన పత్రిక 12వ అధ్యాయము అద్భుత వరాలను గూర్చి మాట్లాడుచున్నది. కానీ అన్వయింపు అనేది సాధారణ వరాలకు చేయవచ్చును (అనగా దేవుడు మనపైయుంచిన సామర్థ్యములకు వేరొక వాక్యభాగము ఎఫెసీయూలకు 4:11-16 ఉపయోగించబడినది, ఏదైతే యితర ప్రత్యేకమైన పరిచర్యలను గూర్చి తెలుపుచున్నదో అది. వాక్యభాగం మొదటి శతాబ్దపు వారి స్వాభావిక వరాలను అద్భుతవరాలతో కలుపుచున్నది. అయినప్పటికి మరల సాధారణ అన్వయింపు చేయవచ్చును. [14]Vine, 714. [15]Alec Motyer, *The Message of Philippians: Jesus Our Joy*, The Bible Speaks Today series, ed. John R. W. Stott (Downers Grove, Ill.: InterVarsity Press, 1984), 177. Motyer listed these passages as sources: Luke 19:17; 2 Timothy 4:18; 1 Peter 5:4; Revelation 22:3, 4; 7:17; 1 Thessalonians 4:17; 1 Corinthians 2:9. [16]NASBలో పంద్రెండవ ఏకవచనము ("I") తర్జమా దారులచే అందించబడింది. [17]మీ శ్రోతలకు పరిచయమున్న మాటలలో మీరు దీనిని ఉదహరించవచ్చు. మనస్సుక వచ్చిన బహు అర్థాలుగల ఇంగ్లీష్ పదాలలో "bear" మరియు "fast" కూడ చేర్చబడి యున్నాయి. [18]Earl F. Palmer, *Integrity in a World of Pretense: Insights from the Book of Philippians* (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 137. [19]KJV "ఒక విషయాన్ని మనస్కరించుదుము" అని చేర్చింది. ఈ ముగింపు యొక్క చేవ్రాత బలము చాలా స్వల్పమైనది, కానీ యిది వచనము యొక్క అర్థాన్ని మార్చదు. [20]Vine, 1207.

[21]Jac J. Muller, *The Epistles of Paul to the Philippians and to Philemo*n, The New International Commentary on the New Testament, ed. F. F. Bruce (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1955), 127. [22]David Lipscomb and J. W. Shepherd, *A Commentary on the New Testament Epistles*, vol. 4, *Ephesians, Philippians, and Colossians* (Nashville: Gospel Advocate Co., 1939), 210. [23]Ralph P. Martin, *The Epistle of Paul to the Philippians*, rev. ed., Tyndale New Testament Commentaries, ed. R. V. G. Tasker (Grand Rapids, Mich.: Wm. B. Eredmans Publishing Co., 1987), 155.